# హిందూ ఉత్తరాధికార చట్టము, 1956
## (1956 లోని 30 వ చట్టము)

( 17వ జూన్, 1956 )

హిందువులలో మరణ శాసన రహితమైన ఉత్తరాధికారమునకు సంబంధించిన శాసనమును సవరించి క్రోడీకరించుట కైన చట్టము.

భారత గణరాజ్యము యొక్క ఏడవ సంవత్సరములో పార్లమెంటుచే ఈ క్రింది విధముగా శాసనము చేయబడినది:—

## అధ్యాయము—1

### ప్రారంభిక

సంగ్రహ నామము విస్తరణ.

1.(1) ఈ చట్టమును హిందూ ఉత్తరాధికార చట్టము, 1956 అని పేర్కొనవచ్చును.

(2) ఇది జమ్మూ—కాశ్మీరు రాజ్యము మినహా యావద్భారత దేశమునకు విస్తరించును.

చట్టముయొక్క వర్తింపు.

2.(1) ఈ చట్టము ఈ క్రింది వారికి వర్తించును:—

(ఏ) వీరశైవుడు, లింగాయతుడు, లేక బ్రహ్మసమాజము, ప్రార్థన సమాజము లేదా ఆర్యసమాజముయొక్క అనుయాయితో సహా, హిందూమతస్థుడై ఆ మతముయొక్క ఏదేని రూపమునకు, లేదా వికాశ దశకు చెందిన ఎవరేనివ్యక్తి,

(బి) బౌద్ధ, జైన లేక సిక్కు మతమునకు చెందిన ఎవరేని వ్యక్తి, మరియు

(సీ) ఈ చట్టమును చేయకుండినచో, దీనిలో ఉల్లేఖించబడిన ఏవేని విషయములలో హిందూశాసనముగా, ఆ శాసనములో భాగముగు ఏదేని ఆచారము లేక వాడుకగాని, అతనికి వర్తించియుండదని రుజువైననే తప్ప, మతరీత్యా ముస్లిము, క్రైస్తవుడు, పార్శీ లేక యూదుడు కానట్టి ఏవరేని వ్యక్తి.

విశదీకరణము—ఈ క్రింది వ్యక్తులు, సందర్భానుసారముగ, హిందూ, బౌద్ధ, జైన లేక సిక్కు మతమునకు చెందినవారు:—

(ఎ) హిందూ, బౌద్ధ, జైన, లేక సిక్కు మతమునకు చెందిన తల్లిదండ్రుల ఔరసుడైన లేక అనౌరసుడైన బిడ్డ, ఎవరైనను.

(బీ) తల్లిదండ్రులలో ఒకరు హిందూ, బౌద్ధ, జైన, లేక సిక్కుమతమునకు చెందిన వారైయుండి అట్టి తల్లి, లేక తండ్రి చెందియున్న, లేక చెందియుండిన జనజాతి, సమాజము, సముదాయము, లేక కుటుంబము యొక్క సభ్యుడుగా పెంచబడునట్టి ఔరసుడైన, లేక అనౌరసుడైన, బిడ్డ ఎవరైనను.

(సీ) మతాంతరణము వలన గాని, పునర్మతాంతరము వలన గాని హిందూ, బౌద్ధ, జైన లేక సిక్కు మతమునకు చెందియున్న వ్యక్తి ఎవరైనను.

(2) ఉపపరిచ్ఛేదము (1) లో ఏమి యున్నప్పటికిని, కేంద్ర ప్రభుత్వము రాజపత్రములో అధిసూచనద్వారా అన్యథా ఆదేశించిననే తప్ప, సంవిధానము యొక్క 366 వ అనుచ్ఛేదము నందలి ఖండము (25) యొక్క భావము లోని ఏదేని అనుసూచిత జనజాతి సభ్యులకు ఈ చట్టములోని దేదియు వర్తించదు.

(3) ఈ పరిచ్ఛేదము నందలి నిబంధనలను బట్టి ఈ చట్టము ఏ వ్యక్తికి వర్తించునో ఆ వ్యక్తి, హిందూమతము నకు చెందినవాడుకాకున్నను, ఈ చట్టము నందలి ఏ భాగములోనైనను "హిందువు" అను పదపరిధి లో చేరియున్నట్లు అన్వయించవలెను.

నిర్వచనములు మరియు అర్థాన్వయములు.

3. (1) ఈ చట్టములో, సందర్భమును బట్టి అర్థము వేరుగా ఉన్ననే తప్ప—

(ఏ) 'జ్ఞాతి' — ఇద్దరు వ్యక్తులు పూర్తిగా పురుషుల ద్వారా ఒకరికొకరు రక్తసంబంధమును బట్టిగాని, దత్తతా సంబంధమును బట్టి గాని, సంబంధితులైనచో అట్టి ఒకవ్యక్తి మరొక వ్యక్తికి జ్ఞాతి యని చెప్పబడును.

1949లోని 9వ మదరాసు చట్టము.

(బి) 'అళియ సంతాన' శాసనము అనగా, ఈ చట్టముచేయబడకుండినచో ఈ చట్టములో నిబంధింప బడిన విషయములను గూర్చి మదరాసు అళియ సంతాన చట్టము,1949 గాని, ఆచారగతమైన అళియ సంతాన శాసనముగాని, వర్తించి యుండి యుండెడి వ్యక్తులకు వర్తింపదగు శాసన పద్ధతి అని అర్థము.

(సీ) 'బంధువు'—ఇద్దరు వ్యక్తులు, పూర్తిగా పురుషుల ద్వారాగాక రక్తసంబంధమును బట్టిగాని దత్తత సంబంధమును బట్టిగాని, ఒకరికొకరు సంబంధితులైనచో అట్టి వ్యక్తి మరొకవ్యక్తికి బంధువు అని చెప్పబడును.

(డీ) 'ఆచారము' మరియు 'వాడుక' అను పదములు, దీర్ఘ కాలముపాటు నిరంతరముగాను, ఏకరూపతతోను, పాటించబడినందున, ఏదేని స్థానిక ప్రాంతము, జనజాతి, సమాజము, సముదాయము, లేక కుటుంబములోని హిందువులలో శాసనమువలె అమలు కలిగియున్న ఏదేని నియమమును సూచించును :

అయితే, ఆ నియమము నిశ్చితమైనదై యుండవలెను ; మరియు అనుచితమైనదిగాను, లోకనీతికి విరుద్ధమైనదిగాను ఉండరాదు : మరియు

అంతేగాక, ఆ నియమము ఒక కుటుంబమునకు మాత్రమే వర్తించెడిదైన సందర్భములో దానిని పాటించుటను ఆ కుటుంబము మానుకొని ఉండరాదు.

(ఈ) 'పూర్ణ రక్త సంబంధము', 'అర్ధ రక్తసంబంధము' మరియు 'ఏకోదర రక్త సంబంధము'—

(i) ఇద్దరువ్యక్తులు ఒకే పూర్వీకుని వలన ఒకే భార్యకు కలిగిన సంతతి వారైనపుడు, పూర్ణ రక్త సంబంధముద్వారాను, ఒకే పూర్వీకునివలన వేరు వేరు భార్యలకు కలిగిన సంతతి వారైనపుడు, అర్ధరక్త సంబంధము ద్వారాను, వారు ఒకరికొకరు సంబంధితులని చెప్పబడుదురు.

(ii) ఇద్దరు వ్యక్తులు ఒకే పూర్వీకురాలికి వేరు వేరు భర్తలవలన కలిగిన సంతతి వారైనపుడు వారు ఏకోదర రక్తసంబంధము ద్వారా ఒకరికొకరు సంబంధితులని చెప్పబడుదురు.

విశదీకరణము— ఈ ఖండములో 'పూర్వీకుడు' అను పదపరిధిలో తండ్రియు, 'పూర్వీకురాలు' అను పదపరిధిలో తల్లియు, చేరియుందురు.

(ఎఫ్) 'వారసు' అనగా మరణశాసనరహితమృతుని ఆస్తికి ఉత్తరాధికారియగుటకు ఈ చట్టము క్రింద హక్కు కలిగి యున్న ఎవరేని పురుషుడు, లేక స్త్రీ అని అర్థము.

(జీ) 'మరణ శాసన రహితమృతుడు'—ఒక వ్యక్తి ఏదేని ఆస్తి వ్యయనము గూర్చి అమలు కాదగు మరణ శాసనమును చేయనిచో ఆ ఆస్తి విషయమున, ఆ వ్యక్తి మరణశాసన రహితముగా మరణించినట్లు భావింప బడును.

(హెచ్) 'మరుమక్కదాయ శాసనము' అనగా ఈ క్రింద తెలిపిన వ్యక్తులకు వర్తించెడి శాసన పద్ధతి అని అర్థము—

(ఏ) ఈ చట్టమును చేయకుండినచో, ఈ చట్టములో ఏ విషయములకై నిబంధనలు చేయబడినవో ఆ విషయమును గూర్చి,

మదరాసు మరుమక్కదాయమ్ చట్టము, 1932 — 1932 లోని 22వ మదరాసు చట్టము

ట్రావంకూరు నాయరు చట్టము, — 1100 లోని 2వ చట్టము

ట్రావంకూరు ఈళ్వా చట్టము, — 1100 లోని 3వ చట్టము

ట్రావంకూరు నంజినాడు వెల్లాల చట్టము, — 1101 లోని 6వ చట్టము

ట్రావంకూరు క్షత్రియా చట్టము, — 1108 లోని 7వ చట్టము

ట్రావంకూరు కృష్ణన్‌వాక మరుమక్కత్తాయి చట్టము, — 1115 లోని 7వ చట్టము

కొచ్చిన్ మరుమక్కత్తాయమ్ చట్టము — 1113 లోని 33వ చట్టము

లేక కొచ్చిన్ నాయరు చట్టము — 1113 లోని 29వ చట్టము.

వర్తించి యుండియుండెడి వ్యక్తులు, లేక

(బీ) ఏ సమాజము యొక్క సభ్యులు (1956 నవంబరు 1వ తేదీకి అవ్యవహిత పూర్వము ఉన్నట్టి) ట్రావంకూరు కొచ్చిన్ రాజ్యములోగాని మదరాసు రాజ్యములోగాని, ఎక్కువగా అధివాసులై యున్నారో ఆ సమాజములకు చెందినవారై యుండి ఈ చట్టమును చేయకుండినచో, ఈ చట్టములో ఏ విషయములకై నిబంధనలు చేయబడినవో ఆ విషయములను గూర్చి స్త్రీ పరంపరద్వారా వంశానుక్రమము గుర్తింపబడునట్టి ఏదైన వారసత్వ పద్ధతి వర్తించి

అయితే, ఇందు అళియ సంతాన శాసనము చేరియుండదు.

(ఐ) 'నంబూద్రి శాసనము' అనగా ఈ చట్టమును చేయకుండినచో, ఈ చట్టములో ఏ విషయములకైౖ నిబంధనలు చేయబడినవో ఆ విషయములను గూర్చి మదరాసు నంబూద్రి చట్టము, 1932 (1933 లోని 21వ చట్టము) కొచ్చిన్ నంబూద్రి చట్టము (1113లోని 17వ చట్టము) లేక ట్రావంకూరు మళయాళ బ్రాహ్మణ చట్టము (1106 లోని 3వ చట్టము) వర్తించి యుండియుండెడి వ్యక్తులకు వర్తించదగు శాసనపద్ధతి అని అర్థము.

(జే) 'సంబంధిత' అనగా ఔరస రక్తబంధుత్వము ద్వారా సంబంధించిన అని అర్థము.

అయితే, అనౌరస సంతానము తమ తల్లికిని, తమలో ఒకరి కొకరును సంబంధితులైనట్లు భావింపబడవలెను. మరియు వారి ఔరసులైన వంశీయులు పైనతెలిపినవారితోను తమలో ఒకరికొకరును సంబంధితులైనట్లు భావింపబడవలెను; మరియు సంబంధమును అభివ్యక్తము చేయు లేక సంబంధికుని తెలుపునట్టి ఏ పదమునైనను తదనుసారముగ అన్వయించవలెను.

(2) ఈ చట్టములో సందర్భమునుబట్టి అర్థము వేరుగానున్ననే తప్ప, పుంలింగమును సూచించు పదముల పరిధియందు స్త్రీలు చేరియున్నట్లు భావించరాదు.

ఈ చట్టమునకు ఇతర శాసనములను అధిగమించు ప్రభావము.

4. (1) ఈ చట్టములో అన్యథా అభివ్యక్తముగా నిబంధించబడినట్లు తప్ప,—

(ఏ) ఈ చట్టము ప్రారంభమగుటకు అవ్యవహితపూర్వము అమలునందున్న హిందూ శాసనము నకు సంబంధించిన ఏదేని శాస్త్ర వాక్యము, నియమము లేక అర్థాన్వయము, లేదా ఆ శాసనములో భాగమగు ఏదేని ఆచారము, లేదా వాడుక, ఈ చట్టములో నిబంధనలు చేయబడిన ఏ విషయములో నైనను ప్రభావరహితమగును.

(బీ) ఈ చట్టము ప్రారంభమగుటకు అవ్యవహితపూర్వము అమలునందున్న ఏదేని ఇతర శాసనము ఈ చట్టములో ఉన్న ఏ నిబంధనలకైనను అసంగతముగా ఉన్నంతమేరకు హిందువులకు వర్తించదు.

(2) వ్యావసాయిక కమతముల ఖండీకరణ నివారణమునకుగాని అట్టి కమతముల విషయమున గరిష్ఠ పరిమితులను నియతము చేయుటకు గాని లేక కౌలుదారీ హక్కుల సంక్రమణమునకుగాని నిబంధనలు చేయునదై తత్సమయమున అమలునందుండు ఏదేని శాసనము యొక్క నిబంధనలకు, ఈ చట్టములోని దేదియు భంగము కలిగించునదిగా భావింపబడరాదని, ఇందు మూలముగా సందేహములను తొలగించుటకై ప్రఖ్యానింపబడినది.

## అధ్యాయము—2

## మరణశాసనరహిత ఉత్తరాధికారము

### సాధారణ విషయములు

చట్టము కొన్ని ఆస్తులకు వర్తించకుండుట.

5. ఈ చట్టము ఈ క్రింది వాటికి వర్తించదు:—

(i) ప్రత్యేక వివాహ చట్టము, 1954 (1954లోని 43వ చట్టము) యొక్క 21వ పరిచ్ఛేదములో నున్న నిబంధనల కారణముగ భారత ఉత్తరాధికార చట్టము, 1925 (1925లోని 39వ చట్టము) ద్వారా ఉత్తరాధికారము క్రమబద్ధము చేయబడిన ఏదేని ఆస్తి,

(ii) ఏదేని దేశీయ రాజ్యాధీశుడు భారత ప్రభుత్వముతో చేసికొనిన ఏదేని ఒప్పందము లేక కరారు యొక్క నిబంధనల ననుసరించి, లేక ఈ చట్టము ప్రారంభమగుటకు పూర్వము చేయబడిన ఏదేని అనుశాసన నిబంధనల ననుసరించి ఏకైక వారసునకు సంక్రమించునట్టి ఏదేని ఎస్టేటు,

(iii) కొచ్చిన్ మహారాజా ప్రఖ్యాపనచేసి 1949 జూన్ 9 వ తేదీగల అధిప్రఖ్యానము (1124 లోని 9వ అధిప్రఖ్యానము) ద్వారా ప్రదత్తము చేయబడిన అధికారముల కారణముగ ప్యాలెస్ అడ్మినిస్ట్రేషన్‌చే నిర్వహింపబడెడి వలియమ్మ ధంపురన్ కోవిలగం ఎస్టేటు మరియు ప్యాలేస్ ఫండు.

సహదాయక ఆస్తిలోని హితము సంక్రమించుట.

6. హిందూ పురుషుడు తన మరణ సమయమున ఒక మితాక్షర సహదాయక ఆస్తియందు ఏదైన హితమును కలిగియుండి, ఈ చట్టము ప్రారంభమైన తరువాత మరణించినప్పుడు, ఆ ఆస్తియందు ఉత్తరజీవనవిధి ననుసరించి ఆ సహదాయ కుటుంబములో ఉత్తరజీవులై యుండు సహదాయాదులకు సంక్రమించును కాని ఈ చట్టము ననుసరించి సంక్రమించదు.

అయితే, మృత వ్యక్తికి ఉత్తర జీవులగు సంబంధులలో, అనుసూచియొక్క వర్గము 1 లో నిర్దిష్టపరచబడిన ఒక సంబంధితురాలుగాని ఆ వర్గములో నిర్దిష్టపరచబడి అట్టి సంబంధితురాలు ద్వారా క్లెయిము చేయు సంబంధితుడు

గానియున్నచో, మితాక్షర సహదాయక కుటుంబ ఆస్తిలో మృతునికి గల హితము ఉత్తర జీవన విధి ద్వారా కాక, ఈ చట్టము క్రింద సందర్భానుసారముగ, మరణశాసనయుక్త ఉత్తరాధికారము ద్వారాగాని, మరణశాసనరహిత ఉత్తరాధికారము ద్వారా గాని, సంక్రమించవలెను.

విశదీకరణము 1:— ఈ పరిచ్ఛేదము నిమిత్తము, హిందూ మితాక్షర సహదాయాది యొక్క హితము, అతనికి విభాగమును క్లెయిము చేయుటకు హక్కు ఉన్నను లేకున్నను అతని మరణమునకు అవ్యవహిత పూర్వము ఆ ఆస్తి యొక్క విభాగము జరిగియుండినయెడల అతనికి ఆ ఆస్తిలో కేటాయింపబడియుండెడి వాటాయే అయియుండునని భావింపబడవలెను.

విశదీకరణము 2:— మృతుని యొక్క మరణమునకు పూర్వమేసహదాయకుటుంబమునుండి వేరుపడినవ్యక్తి గాని అతని వారసులలో ఎవరికి గాని ఈ పరిచ్ఛేదములో నిర్దేశింపబడిన హితమునందు మరణ శాసన రహిత వారసత్వములో వాటాక్లెయిము చేయుటకు వీలు కలుగజేయునదిగా ఈ పరిచ్ఛేదమునకు గల వినాయింపులోని దేదియు అన్వయింపబడరాదు

7. (1) ఈచట్టమును చేయకుండినచో మరుమక్కదాయము లేక నంబూద్రి శాసనము తనకు వర్తించియుండెడి ఒకహిందువు, సందర్భానుసారముగా, తర్వాడ్, తావజి, లేక ఇల్లం యొక్క ఆస్తిలో ఏదేని హితమును తన మరణసమయమున కల్గియుండి ఈ చట్టము ప్రారంభమైన తర్వాత మరణించినపుడు ఆ ఆస్తియందు అతనికి, లేక ఆమెకు గల హితము ఈ చట్టము క్రింద సందర్భానుసారముగ, మరణ శాసనయుక్త లేక మరణ శాసన రహిత ఉత్తరాధికారము ననుసరించి సంక్రమించవలెను; మరుమక్కదాయము, లేక నంబూద్రి శాసనము ననుసరించి సంక్రమించరాదు. తర్వాడ్, తావజి కటుంబ కవరు లేక ఇల్లం యొక్క ఆస్తిలోని హితము సంక్రమించుట.

విశదీకరణము:— ఈ ఉప పరిచ్ఛేదము నిమిత్తము, ఒక తర్వాడ్, తావజి, లేక ఇల్లం యొక్క ఆస్తిలో ఒక హిందువునకు గల హితము, అతనికి లేక ఆమెకు వర్తించదగు మరు మక్కదాయశాసనము, లేక నంబూద్రి శాసనము క్రింద ఆ ఆస్తియొక్క విభాగమును క్లెయిము చేయుటకు అతనికి లేక ఆమెకు హక్కుఉన్నను లేకున్నను, అతని యొక్క లేక ఆమెయొక్క మరణమునకు అవ్యవహిత పూర్వము, సందర్భానుసారముగ, ఆ తర్వాడ్, తావజి, లేక ఇల్లం యొక్క సభ్యులలో, అప్పుడు జీవించియున్న వారందరిమధ్య, ఆ ఆస్తి వ్యక్తి వారీగా విభాగింపబడియుండినచో, సందర్భానుసారముగా, ఆ తర్వాడ్ తావజి, లేక ఇల్లం యొక్క ఆస్తిలో అతనికి లేక ఆమెకు వచ్చియుండెడి వాటాయే అయియుండునని భావింపబడవలెను. మరియు అట్టి వాటా అతనికి లేక ఆమెకు సంపూర్ణ హక్కులతో కేటాయింపబడినట్లు భావింపబడవలెను.

(2) ఈచట్టము చేయకుండినచో అళియ సంతాన శాసనము తనకు వర్తించియుండెడి ఒక హిందువు, ఒక కుటుంబము, లేక సందర్భానుసారముగ, ఒక కవరు యొక్క ఆస్తియందు ఏదేని అవిభక్తహితమును తన మరణ సమయమున కలిగియుండి, ఈ చట్టము ప్రారంభమైన తరువాత మరణించినప్పుడు, ఆ ఆస్తియందు అతనికి, లేక ఆమెకు గల హితము ఈ చట్టము క్రింద సందర్భానుసారముగ, మరణశాసన యుక్తమైన లేక మరణ శాసనరహితమైన ఉత్తరాధికారము ననుసరించి సంక్రమించవలెను; అళియ సంతాన శాసనము ననుసరించి సంక్రమించరాదు.

విశదీకరణము :— ఈ ఉపపరిచ్ఛేదము నిమిత్తము ఒక కుటుంబము లేక కవరు యొక్క ఆస్తిలో ఒక హిందువునకు గల హితము, ఆళియ సంతాన శాసనము క్రింద ఆ ఆస్తి యొక్క విభాగమును క్లెయిముచేయుటకు అతనికి లేక ఆమెకు హక్కు యున్నను, లేకున్నను, అతనియొక్క లేక ఆమెయొక్క మరణమునకు అవ్యవహిత పూర్వము, సందర్భానుసారముగ, ఆ కుటుంబము యొక్క లేక ఆ కవరు యొక్క సభ్యులలో అప్పుడు జీవించియున్న వారందరి మధ్య ఆ ఆస్తి వ్యక్తి వారీగా విభాగింపబడియుండినచో సందర్భానుసారముగా, ఆ కుటుంబపు లేక ఆ కవరుయొక్క ఆస్తిలో అతనికి లేక ఆమెకు వచ్చియుండెడి వాటాయే అయియుండునని భావింపబడవలెను. మరియు అట్టి వాటా అతనికి లేక ఆమెకు సంపూర్ణ హక్కులతో కేటాయింపబడినట్లు భావింపబడవలెను.

(3) ఉప–పరిచ్ఛేదము (1) లో ఏమి యున్నప్పటికిని, ఒక స్థానంవారు ఈ చట్టము ప్రారంభమైన పిమ్మట మరణించినపుడు అతనికి చెందియుండిన స్థానం ఆస్తి, అతని మరణమునకు అవ్యవహిత పూర్వము అతని కుటుంబసభ్యులలో అప్పుడుజీవించియున్న వారందరి మధ్య వ్యక్తివారీగా విభజన చేయబడి యుండిన ఎట్లో అట్లే, ఆ స్థానందారు చెందియున్నట్టి కుటుంబ సభ్యులకును, స్థానందారుని వారసులకును, సంక్రమించవలెను. మరియు ఆ స్థానం దారు యొక్క కుటుంబ సభ్యులకును, అతని వారసులకును వచ్చు వాటాలు వారి వారి ప్రత్యేక ఆస్తియై యుండును .

విశదీకరణము :— ఈ చట్టము చేయబడనిచో స్థానందారు యొక్క పదవికి ఏదేని ఆచారము లేక వాడుక ననుసరించి ఉత్తరాధికారులగుటకు అట్టి స్థానందారు కుటుంబములో ఏ శాఖకు చెందిన పురుష సభ్యులు హక్కుకలిగి ఉండెడివారో అట్టి ప్రతి యొక్క శాఖయు, అది విభక్తమైనదైనను అవిభక్తమైనదైనను ఈ ఉపపరిచ్ఛేదము నిమిత్తము స్థానందారు కుటుంబమునందు చేరియుండును.

**పురుషుల విషయమున ఉత్తరాధికారమును గూర్చిసాధారణ నియమములు.**

8. మరణశాసనరహితముగ మరణించు హిందూ పురుషుని ఆస్తి ఈ అధ్యాయము నందలి నిబంధన ననుసరించి,

(ఏ) ప్రథమత:, అనుసూచి యొక్క వర్గముIలో నిర్దిష్టపరచబడిన సంబంధీకులైన వారసులకును;

(బీ) ద్వితీయత:, వర్గము Iలో వారసులెవరును లేనియెడల, అనుసూచి యొక్క వర్గముIIలో నిర్దిష్టపరచబడిన సంబంధీకులైన వారసులకును;

(సీ) తృతీయత:, ఆ రెండు వర్గములలోని వారసు లెవరును లేనియెడల, మృతుని జ్ఞాతులకును;

(డీ) అంతిమత:, జ్ఞాతులెవరును లేని యెడల, మృతుని బంధువులకును:

సంక్రమించును.

**అనుసూచిలోని వారసులమధ్య ఉత్తరాధికార క్రమము.**

9. అనుసూచిలో నిర్దిష్టపరచబడిన వారసులలో వర్గముI లోని వారందరు ఏకకాలికముగా తమందరికిని చెందునట్లును, ఇతర వారసు లెవరికిని చెందకుండునట్లును, పొందవలెను. వర్గముIIలో మొదటి నమోదులోని వారికి రెండవ నమోదులోని వారికంటె ముందుగా అగ్రగణ్యత ఈయవలెను. రెండవ నమోదులోని వారికి మూడవ నమోదులోని వారికంటె ముందుగా అగ్రగణ్యత ఈయవలెను. మరియు వరుసగా ఈ ప్రకారము ఒకరి తరువాత ఒకరికి అగ్రగణ్యత ఈయవలెను.

**అనుసూచియొక్క వర్గముI లోని వారసుల మధ్య ఆస్తి పంపకము.**

10. మరణశాసనరహిత మృతుని ఆస్తిని, అనుసూచి యొక్క వర్గముIలోని వారసుల మధ్య, ఈ క్రింది నియమముల ననుసరించి పంపకము చేయవలెను :—

నియమము 1 :—మరణశాసనరహిత మృతుని వితంతువు, లేక ఒకరికంటె ఎక్కువ మంది వితంతువులు ఉన్నయెడల, ఆ వితంతువులందరు కలసి, ఒక వాటాను పొందవలెను.

నియమము 2 :—మరణశాసనరహిత మృతుని అనంతరము జీవించియున్న అతని పుత్రులు, పుత్రికలు మరియు తల్లి ఒక్కొక్కరు ఒక్కొక్క వాటాను పొందవలెను.

నియమము 3 :—మరణశాసనరహిత మృతుని, ఒక్కొక్క పూర్వమృత పుత్రుని యొక్క, లేక ఒక్కొక్క పూర్వమృత పుత్రిక యొక్క శాఖలోని వారసులందురు ఒక వాటాను పొందవలెను.

నియమము 4 :—3వ నియమములో నిర్దేశింపబడిన వాటా యొక్క పంపకమును,—

(i) పూర్వమృతపుత్రుని శాఖలోని వారసుల మధ్య, అతని వితంతువు (లేక వితంతువులు కలసి) మరియు జీవించియున్న పుత్రులు, పుత్రికలు సమాన భాగములు పొందునట్లుగను, మరియు అతని పూర్వమృతపుత్రులశాఖలోని వారు అంతే భాగమును పొందునట్లుగను, చేయవలెను.

(ii) పూర్వమృత పుత్రిక యొక్క శాఖలోని వారసుల మధ్య, జీవించియున్న పుత్రులు, పుత్రికలు సమాన భాగములు పొందునట్లు చేయవలెను.

**అనుసూచియొక్క వర్గము IIలోనివారసుల మధ్య ఆస్తి పంపకము.**

11. మరణశాసనరహితమృతుని ఆస్తి అనుసూచి యొక్క వర్గముIIలోని ఏదైనా ఒక నమోదులో నిర్దిష్టపరచబడిన వారసుల మధ్య, సమాన వాటాలు వారికి వచ్చునట్లు పంపకము చేయవలెను.

**జ్ఞాతుల మరియు బంధువుల మధ్య ఉత్తరాధి కారక్రమము**

12. జ్ఞాతుల మధ్యగాని, సందర్భానుసారముగ, బంధువుల మధ్యగాని ఉత్తరాధి కారక్రమము, ఈ క్రింద ఈయబడిన అగ్రగణ్యతా నియమములననుసరించి నిర్ధారణ చేయవలెను :—

నియమము 1 :—ఇరువురు వారసులలో, పూర్వీక పరంపరలో తక్కువ తరములుగల లేక తరములే లేని వారసునకు అగ్రగణ్యత ఈయవలెను.

నియమము 2 :—పూర్వీక పరంపరలోని తరముల సంఖ్య ఒకటే అయిన యెడల, లేక తరములే లేనియెడల అనువంశీయ పరంపరలో తక్కువ తరములుగల, లేక తరములే లేని వారసునకు అగ్రగణ్యత ఈయవలెను.

నియమము 3 :—1వ నియమము, లేక 2వ నియమము క్రింద ఇరువురిలో ఏ ఒక్కరును మరొకరి కంటె అగ్రగణ్యత ఈయబడుటకు హక్కు కలిగి యుండనిచో, వారు ఏకకాలికముగా వాటాదారులగుదురు.

**తరముల సంగణన**

13. (1) జ్ఞాతుల మధ్యగాని, బంధువుల మధ్యగాని, ఉత్తరాధికార క్రమమును నిర్ధారణచేయు నిమిత్తమై మరణ శాసన రహిత మృతుని నుండి వారసునకు, పూర్వీక పరంపరలోని తరములను బట్టిగాని సందర్భాను సారముగ, అనువంశీయ పరంపరలోని తరములను బట్టిగాని, రెంటిని బట్టిగాని, సంబంధ సామీప్యమును గణించవలెను.

(2) పూర్వీక పరంపరలోని తరములను, మరియు అనువంశీయ పరంపరలోని తరములను మరణశాసనరహితమృతుని కలుపుకొని సంగణనచేయవలెను.

(3) పూర్వీక పరంపరలోని, లేక అనువంశీయ పరంపరలోని ప్రతియొక పురుషాంతరము ఒక తరము అగును.

ఒక హిందూ స్త్రీ యొక్క ఆస్తి ఆమెకు సంపూర్ణ హక్కుగల ఆస్తి యగుట.

14. (1) ఈ చట్టము ప్రారంభమగుటకు పూర్వము ఆర్జింపబడినదైనను తరువాత ఆర్జింపబడినదైనను, హిందూ స్త్రీ స్వాధీనము నందున్న ఏ ఆస్తియందైనను ఆమెకు పరిమిత స్వామ్యముగాక సంపూర్ణ స్వామ్యము ఉండును.

విశదీకరణము:—వారసత్వము ద్వారా గాని, వీలునామా ద్వారాగాని, విభాగములో గాని, భరణపోషణకు బదులుగాగాని భరణపోషణ బకాయలకు బదులుగాగాని, తన వివాహమునకు పూర్వమైనను, వివాహ సమయముననైనను, వివాహమునకు పిమ్మట నైనను, ఎవరేని వ్యక్తి నుండి, అతడు సంబంధి అయినను కాకున్నను, దానముగా గాని, తన కౌశలము వలన లేక తాను పాటుపడుట వలన గాని, క్రయము ద్వారా గాని చిరకాల స్వాధీనానుభవముల ద్వారా గాని, మరేదేని ఇతర రీతిగా గాని, హిందూ స్త్రీచే ఆర్జింపబడిన చరాస్తి యైనను స్థిరాస్తి యైనను మరియు, ఈ చట్టము ప్రారంభమగుటకు అవ్యవహితపూర్వము స్త్రీధనముగా ఆమెకున్న ఏదేని ఆస్తితోసహా, ఈ పరిచ్ఛేదములోని "ఆస్తి" యను పదపరిధి యందు చేరియుండును.

(2) దాన రూపమున గాని, వీలునామా లేక ఏదేని ఇతర పత్రము క్రింద గాని, సివిలు న్యాయస్థానము యొక్క డిక్రీ క్రింద లేక ఉత్తరువు క్రింద గాని అధినిర్ణయము క్రింద గాని, ఆర్జింపబడిన ఆస్తియైయుండి, ఆ దానము, వీలునామా, లేక ఇతర పత్రము గాని, ఆ డిక్రీ, ఉత్తరువు, లేక అధినిర్ణయముగాని, అట్టి ఆస్తి యందు పరిమితమైన హక్కును విహితము చేసిన యెడల, అట్టి ఆస్తికి ఉపపరిచ్ఛేదము (1) లో ఉన్నదేదియు వర్తించదు.

హిందూ స్త్రీల విషయమున ఉత్తరాధికారమును గూర్చిన సాధారణ నియమములు.

15. (1) మరణశాసనరహితముగ మరణించు హిందూ స్త్రీ యొక్క ఆస్తి, 16వ పరిచ్ఛేదములో పొందుపరచిన నియమములననుసరించి—

(ఏ) ప్రథమత:—(ఎవరేని పూర్వమృత పుత్రుని లేక అట్టి పుత్రిక యొక్క బిడ్డలతో సహా) పుత్రులకు, పుత్రికలకు మరియు, భర్తకు.

(బీ) ద్వితీయత:—భర్త యొక్క వారసులకు,

(సీ) తృతీయత:—తల్లికి మరియు తండ్రికి,

(డీ) చతుర్థత:—తండ్రి యొక్క వారసులకు, మరియు

(ఈ) అంతిమత:—తల్లి యొక్క వారసులకు సంక్రమించును.

(2) ఉపపరిచ్ఛేదము (1) లో నేమియున్నప్పటికిని,—

(ఏ) హిందూ స్త్రీకి ఆమె తండ్రి లేక తల్లినుండి వారసత్వముగా వచ్చిన ఏదేని ఆస్తి, మృత వ్యక్తికి (ఎవరేని పూర్వ మృత పుత్రుని యొక్క, లేక అట్టి పుత్రిక యొక్క బిడ్డలతో సహా) పుత్రుడు గాని, పుత్రిక గాని లేనిచో ఉపపరిచ్ఛేదము (1) లో నిర్దిష్టపరచబడిన క్రమములో ఆ ఉపపరిచ్ఛేదములో నిర్దేశింపబడిన ఇతర వారసులకు కాక తండ్రి యొక్క వారసులకు సంక్రమించవలెను, మరియు

(బీ) హిందూ స్త్రీకి ఆమె భర్త నుండి, లేక మామ నుండి వారసత్వముగా వచ్చిన ఏదేని ఆస్తి, మృత వ్యక్తికి (ఎవరేని పూర్వ మృత పుత్రుని యొక్క, లేక అట్టి పుత్రిక యొక్క బిడ్డలతో సహా) పుత్రుడు గాని పుత్రిక గాని లేనిచో ఉపపరిచ్ఛేదము (1) లో నిర్దిష్ట పరచ బడిన క్రమములో, ఆ ఉపపరిచ్ఛేదములో నిర్దేశింపబడిన ఇతర వారసులకు కాక, భర్త యొక్క వారసులకు సంక్రమించవలెను.

హిందూ స్త్రీ యొక్క వారసుల మధ్య ఉత్తరాధికార క్రమము మరియు పంపకపు రీతి

16. పరిచ్ఛేదము 15లో నిర్దేశింపబడిన వారసుల మధ్య ఉత్తరాధికారక్రమము, ఈ క్రింది నియమముల ప్రకారము ఉండవలెను, మరియు ఆ వారసుల మధ్య మరణశాసనరహితమృతవ్యక్తి యొక్క ఆస్తి పంపకము, ఈ క్రింది నియమముల ప్రకారము జరుగవలెను, అవేవనగా :—

నియమము 1 :—15వ పరిచ్ఛేదములోని ఉపపరిచ్ఛేదము (1) లో నిర్దిష్టపరచబడిన వారసులలో, ఒక సమోదులోని వారికి, ఏదేని ఆతరువాతి సమోదులోని వారికంటె అగ్రగణ్యత ఈయవలెను. మరియు ఒకే సమోదులో చేర్చబడినవారు ఏకకాలికముగా వాటాదారులగుదురు.

నియమము 2 :—మరణశాసనరహిత మృతవ్యక్తి కంటె పూర్వము ఎవరేని అతని యొక్క పుత్రుడు, లేక పుత్రిక మృతిచెందియుండి, ఆ పుత్రుని యొక్క, లేక ఆ పుత్రిక యొక్క బిడ్డలు ఆ మృతవ్యక్తి యొక్క మరణ సమయమున జీవించి యున్న యెడల ఆ బిడ్డలు, మరణ శాసనరహిత మృత వ్యక్తి మరణ సమయమున అతడి పుత్రుడు, లేక పుత్రిక జీవించి యుండినచో అతడు లేక ఆమె పొందియుండెడి వాటాను పొందవలెను.

నియమము 3 :—15వ పరిచ్ఛేదము లోని ఉపపరిచ్ఛేదము (1) యొక్క ఖండములు (బీ), (డీ) మరియు (ఈ) లోను, ఉపపరిచ్ఛేదము (2)లోను నిర్దేశింపబడిన వారసులకు, మరణశాసనరహిత మృతవ్యక్తి ఆస్తి యొక్క సంక్రమణము, ఆ ఆస్తి, తండ్రి యొక్క లేక తల్లి యొక్క, లేక సందర్భానుసారముగ, భర్త యొక్క ఆస్తి అయి యుండి, అట్టి వ్యక్తి మరణశాసనరహిత మృతవ్యక్తి మరణమునకు అవ్యవహితానంతరము ఆ ఆస్తి విషయమున మరణ శాసనము చేయకుండా మరణించి యుండిన యెడల వర్తించియుండెడి నియమముల ప్రకారముగాను, అదే క్రమములోను, జరుగవలెను.

మరుమక్కదాయము మరియు ఆళియ సంతాన శాసనములు వర్తించెడి వ్యక్తులను గూర్చిన ప్రత్యేక నిబంధనలు.

17. ఈ చట్టము చేయకుండినచో మరుమక్కదాయ శాసనము లేక ఆళియ సంతాన శాసనము వర్తించి యుండెడి వ్యక్తుల విషయమున 8,10,15 మరియు 23 పరిచ్ఛేదముల నిబంధనలు—

(i) 8వ పరిచ్ఛేదము యొక్క ఉపఖండములు (సీ) మరియు (డీ)లకు బదులు ఈ క్రిందిది అనగా :—

"(సీ) తృతీయత:—ఆ రెండు వర్గములలో దేనిలోగాని వారసులెవరూ లేని యెడల జ్ఞాతులైనను, బంధువులైనను అతని యొక్క సంబంధీకులకును" ఉంచబడిన ఎట్లో అట్లే.

(ii) 15వ పరిచ్ఛేదములోని ఉపపరిచ్ఛేదము (1) యొక్క (ఏ) నుండి (ఈ) వరకు గల ఖండములకు బదులు ఈ క్రిందివి, అనగా :—

"(ఏ) ప్రథమత:— (ఎవరేని పూర్వ మృత పుత్రుని లేక అట్టి పుత్రిక యొక్క బిడ్డలతో సహా) పుత్రులకు, పుత్రికలకు మరియు తల్లికి:

(బీ) ద్వితీయత:— తండ్రికి మరియు భర్తకు ;

(సీ) తృతీయత:—తల్లి యొక్క వారసులకు ;

(డీ) చతుర్దత:—తండ్రి యొక్క వారసులకు; మరియు

(ఈ) అంతిమత:— భర్త యొక్క వారసులకు" ఉంచబడిన ఎట్లో అట్లే,

(iii) 15వ పరిచ్ఛేదములోని ఉపపరిచ్ఛేదము (2) యొక్క ఖండము (ఏ) వదలివేయ బడిన ఎట్లో అట్లే;

(iv) 23 వపరిచ్ఛేదము వదలివేయబడిన ఎట్లో అట్లే; ప్రభావము కలిగి యుండును.

## ఉత్తరాధికారమునకు సంబంధించిన సాధారణ నిబంధనలు

పూర్ణ రక్తసంబంధమునకు అర్ధరక్తసంబంధము కంటె అగ్రగణ్యత ఈయవలసియుండుట.

18. సంబంధపు స్వభావము మిగతా విషయము లన్నింటిలో ఒకే విధముగానున్నచో, పూర్ణ రక్తసంబంధము ద్వారా మరణ శాసనరహితమృతునికి సంబంధితులైన వారసులకు అర్ధరక్తసంబంధము ద్వారా సంబంధితులైన వారికంటె అగ్రగణ్యత ఈయవలెను.

ఇరువురు లేక అంతకెక్కువ మంది వారసులున్నప్పుడు ఉత్తరాధికార పద్ధతి.

19. మరణశాసనరహితమృతుని ఆస్తికి ఇరువురు, లేక అంత కెక్కువమంది వారసులు ఏకకాలికముగా ఉత్తరాధికారులైనచో వారు ఆ ఆస్తిలో:

(ఏ) ఈ చట్టములో అన్యథా అభివ్యక్తముగా నిబంధించబడినట్లు తప్ప, శాఖవారీగా కాక, వ్యక్తివారీగా వాటా తీసికొందురు, మరియు

(బీ) సంయుక్తభాగస్వాములు కాకుండా, సహభాగస్వాములగుదురు.

గర్భస్థ శిశువు యొక్క హక్కు.

20. మరణశాసనరహితమృతుని మరణ సమయమున తల్లి గర్భము నందుండి ఆ తరువాత సజీవముగా జన్మించిన శిశువు, అట్టి మరణశాసనరహితమృతుని మరణమునకు పూర్వము జన్మించి యుండిన ఎట్లో అట్లే ఆ మరణశాసనరహితమృతుని ఆస్తిని వారసత్వములో పొందుటకు హక్కు కలిగి యుండును. మరియు అట్టి సందర్భములో మరణశాసనరహితమృతుని మరణ తేదీ లగాయతు వారసత్వము నిహితమైనట్లు భావించవలెను.

21. ఇరువురు వ్యక్తులు మరణించగా, వారిరువురూ ఒకేసమయమున మరణించినారా, లేక వారిలో ఎవరుముందు మరణించినారను అనిశ్చిత పరిస్థితి ఏర్పడినచో, అపుడు, ఆస్తికి ఉత్తరాధికారమునకు సంబంధించిన ప్రయోజనము లన్నింటికై, తద్విరుద్ధముగ రుజువు చేయబడువరకు, వయసులో పెద్దవాడు ముందుమరణించినట్లు పురోభావన చేయవలెను. ఏకకాలమున సంభవించిన మరణముల విషయమున పురోభావన.

22. (1) ఏదేని స్థిరాస్తియందు, లేక పూర్తిగా తానొక్కడేగాని ఇతరులతో కలసి గాని సాగించిన ఏదేని వర్తకము నందు, మరణశాసనరహితమృత వ్యక్తికియున్నహితము, ఈ చట్టము ప్రారంభమైన పిమ్మట అనుసూచి యొక్క వర్గము 1లో నిర్దిష్టపరచబడిన వారసులలో ఇరువురికి, లేక అంతకంటే ఎక్కువ మందికి సంక్రమించి యుండి, అట్టి వారసులలో ఒకరు, ఆ ఆస్తిలోని లేక వర్తకములోని తన హితమును బదిలీ చేయుటకు తలపెట్టిన యెడల, బదిలీ చేయుటకు తలపెట్టబడిన హితమును ఆర్జించుటకు ఇతర వారసులు అగ్రగణ్యమైన హక్కు కలిగి యుందురు. కొన్ని సందర్భములలో ఆస్తి నార్జించుటకు అగ్రగణ్యమైన హక్కు.

(2) మృతవ్యక్తి యొక్క ఆస్తి యందలి ఏదేని హితము ఎంత ప్రతిఫలమునకు ఈ పరిచ్ఛేదము క్రింద బదిలీ చేయవచ్చుననునది, పక్షకారుల మధ్య కరారేదియు లేనిచో ఆ విషయమున దరఖాస్తు పెట్టుకొనబడిన మీదట, న్యాయస్థానము నిర్ధారణ చేయవలెను. ఆ హితమును ఆర్జించుటకు తలపెట్టిన ఏ వ్యక్తి యైనను, అట్లు నిర్ధారణ చేయబడిన ప్రతిఫలమునకు దానిని ఆర్జించుటకు ఇష్టపడనియెడల, అట్టి వ్యక్తి, ఆ దరఖాసు కైన ఖర్చు లన్నింటిని, లేక అందుకు ఆనుషంగికమైన ఖర్చులన్నింటిని చెల్లించవలసియుండును.

(3) అనుసూచియొక్క వర్గము Iలో నిర్దిష్టపరచబడిన వారసులలో ఇరువురు, లేక అంతకెక్కువమంది ఈ పరిచ్ఛేదము క్రింద ఏదేని హితము నార్జించుటకు తలపెట్టినచో, అధికతమమైన ప్రతిఫలమును ఈయజూపు వారసునకు అగ్రగణ్యత ఈయవలెను.

విశదీకరణము :— ఈ పరిచ్ఛేదములో 'న్యాయస్థానము' అనగా ఏ న్యాయస్థానపు అధికారితా పరిధిలో స్థిరాస్తి ఉన్నదో, లేక వర్తకము సాగింపబడుచున్నదో ఆ న్యాయస్థానమని అర్థము; ఈ పదపరిధిలో, రాజ్య ప్రభుత్వము రాజపత్రములో అధిసూచన ద్వారా ఈ విషయమున నిర్దిష్టపరచునట్టి ఏదేని ఇతర న్యాయస్థానము చేరియుండును.

23. మరణశాసనరహితముగా మృతుడైన ఒక హిందూ వ్యక్తికి, అనుసూచియొక్క వర్గము Iలో నిర్దిష్ట పరచబడిన పురుష వారసులు మరియు స్త్రీ వారసులలో ఉభయులును ఉత్తరజీవులై యుండి, అతని యొక్క, లేక ఆమెయొక్క ఆస్తియందు పూర్తిగా అతనియొక్క లేక ఆమె యొక్క కుటుంబ సభ్యుల ఆక్రమణలో నున్న ఒక నివాసగృహము చేరియున్న యెడల, ఈ చట్టము నందేమి యున్నప్పటికినీ, పురుష వారసులు ఆ గృహము నందు తమతమ వాటాలను విభజన చేసికొనునంత వరకు నివాసగృహము యొక్క విభాగమును క్లెయిము చేయుటకు అట్టి ఎవరేని స్త్రీ వారసురాలికి హక్కు ఉత్పన్నము కాదు. కాని స్త్రీవారసురాలికి అందు నివసించుటకు హక్కు ఉండును: నివాస గృహముల విషయమున ప్రత్యేక నిబంధన.

అయితే అట్టి వారసురాలు పుత్రిక అయిన యెడల, ఆమె అవివాహిత యైనచో, లేక తన భర్తచే విడిచిపెట్టబడినచో, లేక అతని నుండి వేరుపడినచో, లేక వితంతువు అయినచో మాత్రమే ఆ నివాస గృహమునందు నివసించుటకు ఆమెకు హక్కు ఉండును.

24. ఒక పూర్వమృతపుత్రుని యొక్క వితంతువుగా, ఒక పూర్వమృత పుత్రుని యొక్క పూర్వమృతపుత్రుని వితంతువుగా, లేక ఒక సోదరుని వితంతువుగా, మరణ శాసనరహితమృతుని యొక్క ఏ సంబంధితులైనను, ఉత్తరాధికారము ప్రాప్తించు తేదీన పునర్వివాహము చేసికొని యుండిన యెడల, ఆమెకుఅట్టి వితంతువుగా మరణశాసన రహితమృతుని ఆస్తికి ఉత్తరాధికారిణి యగుటకు హక్కు ఉండదు. పునర్వివాహము చేసికొన కొందరు వితంతువుల వితంతువులుగా వారసుల కారు.

25. హత్య చేసినట్టి లేక హత్య చేయుటకు దుష్ప్రేరణ చేసినట్టి వ్యక్తి, హతుడైన వ్యకి యొక్క ఆస్తిని గాని, ఏ ఆస్తికి ఉత్తరాధికార సంసిద్ధి కొరకు అతడు, లేక ఆమె ఆ హత్య చేసెనో లేక చేయుటకు దుష్ప్రేరణ చేసెనో, అట్టి ఏదేని ఇతర ఆస్తినిగాని, వారసుడుగా లేక వారసురాలిగా పొందుటకు అనర్హుడగును, లేక అనర్హురాలగును. హంతకుని అనర్హత.

26. ఈ చట్టము ప్రారంభమగుటకు పూర్వముగాని, పిమ్మటగాని, ఒక హిందువు మరొక మతమునకు మారుట వలన హిందూమతమునకు చెందియుండకుండిన, లేక చెందకుండిన యెడల, అట్టి మతాంతరణ జరిగిన పిమ్మట అతనికి, లేక ఆమెకు జన్మించిన బిడ్డలు, లేక వారి అనువంశీయులు, ఆ ఉత్తరాధికారము ప్రాప్తించునప్పుడు హిందువులై యున్ననే తప్ప, వారి హిందూ సంబంధీకులలో ఎవరి ఆస్తినైనను వారసులుగా పొందుటకు అనర్హు లగుదురు. మతాంతరితుని అనువంశీయులకు అనర్హత.

27. ఏ వ్యక్తియైనను ఈ చట్టము క్రింద ఏదేని ఆస్తిని వారసత్వములో పొందుటకు అనర్హుడైనచో, అట్టి వ్యక్తి మరణశాసన రహిత మృతునికంటే ముందే మరణించిన ఎట్లో అట్లే ఆ ఆస్తి సంక్రమించవలెను. నవారసత్వముకుఅనర్హుడై వృడు ఉత్తరాధికారము.

రోగము, లోపము మొదలైనవి అనర్హత కలిగించ కుండుట.

28. ఏ వ్యక్తియు ఏదేని రోగము, లోపము లేక అంగ వైకల్యము కారణముగగాని, ఈ చట్టములో నిబంధించబడినట్లు తప్ప ఎట్టిదైనను ఏదేని ఇతర కారణముగగాని, ఏదేని ఆస్తివిషయమున ఉత్తరాధికార ప్రాప్తికి అనర్హుడుకాడు.

రాజ్యగామిత్వము

వారసులు లేకుండుట.

29. మరణశాసనరహితమృతవ్యక్తి ఆస్తికి ఈ చట్టపు నిబంధనల ననుసరించి ఉత్తరాధికారి యగుటకు అర్హులైన వారసులెవరును లేనియెడల, అట్టి ఆస్తి ప్రభుత్వమునకు సంక్రమించును. ఏబాధ్యతలకును, దాయిత్వములకును వారసుడు లోబడి యుండెడి వాడో, వాటన్నటికిని లోబడి ప్రభుత్వము ఆ ఆస్తిని పొందవలెను.

## అధ్యాయము—3

### మరణశాసనయుక్త ఉత్తరాధికారము

మరణ శాసన యుక్త ఉత్తరాధికారము.

30. ఏ హిందువైనను, భారత ఉత్తరాధికార చట్టము, 1925 (1925లోని 39వ చట్టము) యొక్క, లేక తన వీలునామా సమయమున అమలునందుండి హిందువులకు వర్తించెడి ఏదేని ఇతర శాసనము యొక్క, నిబంధనల ననుసరించి తాను వ్యయనము చేయుటకు వీలగు ఏ ఆస్తినైనను వీలునామాద్వారాగాని ఇతర మరణ శాసనముద్వారాగాని వ్యయనము చేయవచ్చును.

విశదీకరణము : —మితాక్షర సహదాయాదిత్వపు ఆస్తియందు ఒక హిందూ పురుషుని హితము, లేక ఒక తర్వాడు తావజీ, ఇల్లం, కుటుంబ లేదా, కవరునకు చెందిన ఆస్తిలో ఒక తర్వాడు, తావాజి, ఇల్లం, కుటుంబ లేదా కవరునకు చెందిన సభ్యుని యొక్క లేక సభ్యురాలియొక్క హితము, ఈ చట్టములో లేక తత్సమయమున అమలునందుండు ఏదేని ఇతర శాసనములో ఏమి యున్నప్పటికినీ, ఈ పరిచ్ఛేదపు భావములో అతడు లేక ఆమె వ్యయనము చేయ దగినదిగా భావింపబడవలెను.

## అధ్యాయము—4

### రద్దులు

31. (రద్దులు) రద్దుచేయు మరియు సవరణచేయు చట్టము, 1960 (1960 లోని 58వ చట్టము) 2వ పరిచ్ఛేదము మరియు మొదటి అనుసూచిద్వారా రద్దు చేయబడినది.

## అనుసూచి

(8వ పరిచ్ఛేదము చూడుడు)

వర్గము మరియు వర్గము II లలోని వారసులు

వర్గము —

పుత్రుడు, పుత్రిక, వితంతువు, తల్లి, పూర్వమృతపుత్రుని పుత్రుడు, పూర్వమృతపుత్రుని పుత్రిక, పూర్వమృత పుత్రిక యొక్క పుత్రుడు, పూర్వమృతపుత్రిక యొక్క పుత్రిక, పూర్వమృతపుత్రుని వితంతువు, పూర్వమృతపుత్రుని యొక్క పూర్వమృతపుత్రుని పుత్రుడు, పూర్వమృతపుత్రుని యొక్క పూర్వమృతపుత్రునిపుత్రిక, పూర్వమృతపుత్రుని యొక్క పూర్వమృతపుత్రుని వితంతువు.

వర్గము —

తండ్రి.

(1) పుత్రుని పుత్రిక యొక్క పుత్రుడు,

(2) పుత్రుని పుత్రిక యొక్క పుత్రిక,

(3) సోదరుడు,

(4) సోదరి,

III (1) పుత్రిక యొక్క పుత్రుని పుత్రుడు,

(2) పుత్రిక యొక్క పుత్రుని పుత్రిక,

(3) పుత్రిక యొక్క పుత్రిక పుత్రుడు,

(4) పుత్రిక యొక్క పుత్రిక పుత్రిక.

IV (1) సోదరుని పుత్రుడు,

(2) సోదరి పుత్రుడు,

(3) సోదరుని పుత్రిక.

(4) సోదరి పుత్రిక.

V తండ్రి తండ్రి, తండ్రి తల్లి.

VI తండ్రి యొక్క వితంతువు, సోదరుని వితంతువు.

VII తండ్రి సోదరుడు, తండ్రి సోదరి.

VIII తల్లి యొక్క తండ్రి, తల్లి తల్లి.

IX తల్లి సోదరుడు, తల్లి సోదరి.

విశదీకరణము : ఈ అనుసూచిలో సోదరుడు లేక సోదరిక గల నిర్దేశములందు, ఏకోదరరక్తపు సోదరుడు లేక సోదరి చేరరు.